దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

# నెమలి దేవుడు

చిన్నపిలగాడి మాదిరి కొమ్మల్ని ఆడిస్తా వానలో తడస్తా వుండాది యాపచెట్టు.

చీకటి గుడ్లురుముతా తళతళ మని మెరుపు కత్తుల్ని విసరతా వుండాది.

మూలస్తానమ్మ గుడిలో కొలువుదీరిన దీపాలు గాలికి రెపరెపలాడతా తలలూపుతున్నాయి.

రాతి కూసం మింద కుర్చున్న కప్పూరదీపం అనిందిగదా!

"ఈ వాన వెలిస్తేగాని గోపినింటిది రాదు. గోపినింటిది వస్తేగాని మనము దేవలోకానికి పోలేము. ఈ రాత్తిరి మనకు శివరాత్తిరి జాగారమే" అనింది గమగమా పలవరిస్తా.

"అబ్బా... ఏమి పరిమళమే నీది. మనసుని భక్తిభావంతో నింపేస్తావు. అందుకే నువ్వంటే దేవుడికి అంత ఇష్టం" అనింది పరవశిస్తా రాశింటి దీపం.




"నిన్ను చూస్తే మాకు భలే కుళ్ళుగా వుంటుంది తెలుసా? దేవునికోసమే పుట్టావు. దేవుని హృదయాన్ని వెలిగిస్తావు. ఎంత అదృష్టమే నీది" అనింది పెద్దింటి దీపం.

"నేను దేవునికోసం పుట్టిన మాట నిజమే కాని, నేను ఎంతసేపు వెలుగుతానని, నాదేమదృష్టం? అదృష్టమంటే చిన్నపిలకాయలది గదా! దేవుడు పిల్లోల్లకోసమే పుట్టినాడు. ఎప్పుడూ వాళ్ళ హృదయాలలోనే కొలువై వుంటాడు" అని చెప్పింది కప్పూరదీపం.

"పిల్లోల్లంటే దేవుడికి అంత ఇష్టమా?" అని అడిగింది మిద్దింటి దీపం.

"చిన్నగా చెప్తావా తల్లీ! పిలకాయలంటే పాణం. ఎంతపాణం అనేది నెమలిదేవుడు కత చెప్తేనే గాని మీకు అర్తంగాదు" అనింది కప్పూరదీపం.

"అయితే ఆ కతేంటో చెప్పరాదా?" అని అడిగింది రాశింటి దీపం.

కప్పూరదీపం గమగమా పలవరిస్తా కతనెత్తుకునింది.

* * *

ఆపొద్దు బడికి పోలేదు పెదబ్బ.

అంతకుముందు రోజు నాలుగోపాఠం వరకు నోట్సు రాసుకోని రమ్మని చెప్పినాడు సుబ్బారెడ్డి అయివోరు. ఇంటికొచ్చినాక గూడా చదువుకోవడం, రాయడమంటే భలేబాధ పెదబ్బకి.



## బికినీకి మించి వెళ్లను

ఒళ్లు దాచుకోకుండా నటించే నెతా న్యాసింగ్ ఒకప్పటి మిస్ కొల్‌కటా. 'ఫన్‌టూష్'లో మొదటిసారి నటించింది. అది దారుణమైన ఫ్లాప్. 'తుమ్' సినిమా హిట్. నెతాన్యా భారీగా ఎక్స్‌పోజ్ చేసింది. బికినీ సీన్‌ల గురించి ప్రశ్నిస్తే 'స్విమ్మింగ్ దృశ్యాల్లో చీర కట్టుకుంటారా?' అని ఎదురు ప్రశ్నిస్తుంది. పైగా 'నేను చాలా స్ట్రిక్ట్. బికినీకి మించి వెళ్లను' అని దబాయిస్తుంది కూడా. నెతాన్యా 19వ పుట్టినరోజు నాడు ఆమె బాయ్ ఫ్రెండ్ ఒక రెడ్‌పార్టీ ఇచ్చాడు. అంటే ఒక పడవను ఎర్రని గులాబీలతో అలంకరించి, అందులో వస్తువులన్నీ ఎర్రరంగులో అమర్చాడు. రాత్రంతా రెడ్‌వైన్ తాగి కళ్లు కూడా ఎర్రబడే వుంటాయి!

నోట్సు రాయనందుకు కానగబరగ ఇరిగిపాయింది. వొంటిమింద వాతలు తేలిపాయినాయి.

అయినా బుద్ధుంటే గదా! దెబ్బల్ని బడిలోనే మరిచిపాయినాడు. రాత్తిరి చిన్నవ్వ బాలనాగమ్మ కత చెప్తా వుంటే వింటా మల్లా నోట్సు రాయడం మరిచిపాయినాడు.

తెల్లారినాక,

కడుపునిండా సద్ది తాగి పుస్తకాలు బేగులో సర్దుకుంటా వుంటే గుర్తుకొచ్చింది.

''ఒరి నీయక్కా! నోట్స్ రాయడం మరిచిపాయినామే'' అని నాలిక కొరుక్కున్నేడు పెదబ్బ.

''ఈ పొద్దు బడికిపోతే చావేగతి. ఇంట్లోనే వుంటే బడికి ఎందుకు పోలేదని కల్లెణమ్మ సావగొట్టేస్తింది. ఏం చేసేదిరా దేవుడా!'' అని మనసులో అనుకుంటా పుస్తకాల బేగు సంకకు తగిలించుకుని మంగళగుట్టలో నడస్తా వుండాడు. దెబ్బలు తప్పించుకునే ఉపాయం తట్టింది.

బడికి పోకుండా నేరుగా మంగళగుట్టలో వుండే ఏనుగు గుండ్ల దెగ్గిరికి పొయినాడు.

గుండ్ల ముందర చెదులు మేస్తా వున్నింది నెమలి. దాన్నే చూస్తా కుర్చున్నాడు.

ఇంతలో,

గుండ్లల్లో వుండే గెవిలోనుంచి ఒగాయన బీతరపు అరుసుకుంటా పరిగెత్తుకుంటా వచ్చినాడు. ఆయన వీపుమింద 'జుమ్మని' మోరస్తా తేనీటీగలు తరమతా వుండాయి.

చస్తినో బతికితినో అని చెప్పి పరిగెత్తతా వుండాడు. కొంతదూరం తరిమి వెనక్కి తిరిగినాయి తేనెటీగలు. మల్లా గెవిలోకి పొయ్యి తేనెతుట్టిమింద వాలినాయి.

పాపం ఆయన్ని వొళ్ళంతా దద్దుర్లు తేలేట్టు కరిచేసినాయి. గెసపోస్తా రాతిమింద కుర్చున్నేడు.

పెదబ్బ లేసి ఆయన దెగ్గిరికి పొయినాడు.

ఆయనది నల్లని చాయ. ఎర్రని కండ్లు. నుదుటిమింద వీబూది పట్టీలు తీసుకోని వుండాడు.

నువ్వెవురు అన్నెట్టు తలెత్తి పెదబ్బని చూసినాడు.

''వొళ్ళంతా తుమ్మేకు పసురు పూసుకోని పొయ్యి తేనె తీస్తారు. వొట్టి చేతుల్తో పొయ్యి తేనె తీస్తారా ఎక్కడన్నా?'' అన్నేడు పెదబ్బ.

''నాకేం తెలుసు తుమ్మేకు పసురు పూసుకోవల్లని?'' అన్నేడు పుల్ల తీసుకుని వీపుమింద గోక్కుంటా.

''వొళ్ళంతా తుమ్మేకు పసురు పూసుకుంటే తేనెటీగలు కరిసినా విషమెక్కదు. సలుపుండదు. అయినా... మా మంగళగుట్టలో తేనె తీసేదానికి నువ్వెవరు? నీకు ఏమి అతికారం వుండాది?'' అని గదమాయించినాడు పెదబ్బ.

''నేను మీ ఇల్లిలిపు చుట్టాన్నిలే'' అన్నేడు.

''మా చుట్టానివా! నిన్ను ఎప్పుడూ చూల్లేదే? నీ పేరేమి?'' అని అడిగినాడు పెదబ్బ.

''నీ పేరే నా పేరు'' అన్నేడు.

''నా పేరు పెదబ్బ'' అన్నెడు.

''ఆ పేరు పెట్టుడుపేరు గదా! ఇంగొక పేరు''

''ఇంగొక పేరంటే జి. కరుణాకర్ నాయుడు'' అన్నేడు తన పూర్తిపేరు చెప్తా.

''తిది నచ్చిత్తరాన్ని బట్టి మీ అమ్మ పెగ్గిపడతా పెట్టుకున్నె పేరు. నీ అసలు పేరు అదే మీ ఇల్లిలిపు దేవుడి పేరు'' అని గుర్తు చేసినాడు.

''మా ఇల్లిలిపు దేవుడంటే సుబ్రమన్నె స్వామి'' అన్నేడు పెదబ్బ.

''ఆ... ఆ సుబ్రమన్నె స్వామినే నేను'' అన్నేడు.

''నేను నమ్మను. దేవుడెక్కడైనా కనిపిస్తాడా?'' అన్నేడు పెదబ్బ.

''కనిపిస్తాను. కష్టజీవులకీ, మీ పిలకాయలకీ మాత్తరమే కనిపిస్తాను'' అన్నేడు సుబ్రమన్నె స్వామి.

''అట్లయితే... ఆర్కాట్ కావిడంటే నీకు ఇష్టంగదా! ఆ కావిడికి కట్టిన మువ్వని చూపించు. ఆ మువ్వ 'హరోహర' అని మోగిందంటే అప్పుడు నమ్ముతాను నేను'' అన్నేడు పెదబ్బ.

సుబ్రమన్నెస్వామి గుప్పిటని మూసి ఏదో గొణిగినాడు. గుప్పెట తెరిచేసరికి చేతిలో మువ్వ వున్నింది.

పెదబ్బ మువ్వని తీసుకోని చెవికాడ పెట్టుకోని కుదిలించినాడు.

ఆ మువ్వ ఘల్లుఘల్లుమని మోగకుండా 'హరోహరా'ని' మోగింది. వొళ్ళు జల్లుమనింది. రోమాలు నిక్కబొడుచుకున్నాయి. పెదబ్బయితే నిశ్చలకపొయినాడు.

''నువ్వు మా సుబ్రమన్నెస్వామివే! ఆర్కాట్ కావిడికి కట్టిన మువ్వ హరోహరా అని మోగితిందని మా చిన్నవ్వ చెప్పింది'' అన్నేడు పెదబ్బ.

ఆ మాటకి సుబ్రమన్నెస్వామి నవ్వినాడు.

''నిన్ను నేను పెదబ్బాని పిలవను. సుబ్రమన్నెం నాయుడు అని పిలస్తాను'' అన్నేడు సుబ్రమన్నెస్వామి.

''నీకిష్టమైన పేరు. నీ పేరు. నువ్వు ఏ పేరు పెట్టి పిలిచినా నాకిష్టమే. నిన్ను గూడా నేను సుబ్రమన్నెస్వామి అని పిలుస్తాను'' అన్నేడు పెదబ్బ.

''యోవ్.. గోపిని సుబ్రమన్నెం నాయుడు నాకు తేనె తాగాలని మనసైతా వుండాదయా!'' అన్నేడు చిన్నపిలగాడి మాదిరి మూతిపెట్టి.

''తేనెటీగలు కుట్టి వొళ్ళంతా దద్దుర్లు లేసినాయి. నీకు ఇంగా బుద్దిరాలేదా స్వామి'' అన్నేడు పెదబ్బ.

''యోవ్... తేనె తాగాలని వుండాదయా!'' అన్నేడు ముదిగారంగా.

''తుమ్మేకు పసరు నేను పూసుకోను స్వామి. నువ్వే పూసుకో. నువ్వే ఎక్కి తేనెతుట్టి తెంపుకో'' అన్నేడు పెదబ్బ.

''సరేలే.. నేనే పూసుకుంటాలే! నాకే పూసెయ్. నాకే పూసెయ్!'' అన్నేడు చిన్నపిలగాడు మాదిరి.

ఆపాట్నే చెనిగి చేనులోకి పొయ్యి తుమ్మేకు పెరుక్కోనివచ్చి, గుండ్రాయితో దంచి పసరు పిండి సుబ్రమన్నెస్వామి వొళ్ళంతా పూసినాడు. పసురు పూయగానే వొంటికి కారం పట్టించినట్టు వొళ్ళంతా మంటలు.

ఆ మంటలకి తట్టుకోలేక ''ఓయమ్మల్లా .. ఓయమ్మల్లా'' అని ఎగిరినాడు.

''ఎందుకట్టా చిన్నపిలగాడి మాదిరి ఎగరతావు సుబ్రమన్నెస్వామి. వోర్చుకో! దద్దుర్లకి మంచి మందు. పుండు పడకుండా మాడిపోతాయి'' అన్నేడు పెదబ్బ.

పసరు ఆరిపోగానే మంట తగ్గింది.

పెదబ్బ బుజాల మిండెక్కి భయంభయంగా తేనెపట్టుని పట్టుకున్నాడు సుబ్రమన్నెస్వామి. తేనెటీగలు జుమ్మని పైకి లేసినాయి. పసురు వాసనకి వొంటిమింద మూగలేదు. తేనెపట్టుని వొదిలేసి

దూరంగా పొయినాయి.

తేనె పట్టుని తెంపుకుని కిందికి దిగినాడు. చేతుల్లో పట్టుతేనె గమగమా పలవరించింది.

కొంచెం తేనెని నోట్లో పిండుకుని రుచి చూసినాడు.

''అబ్బా! భలే తియ్యగా వుండాది'' అని చప్పరిస్తా ఆత్తరవాత్తరంగా పిండుకోని తాగేస్తా వుండాడు. పెదబ్బకి నోట్లో నీళ్ళూరిపాయినాయి. కోపంగూడా వచ్చింది.

''నువ్వే అంతా తాగొద్దు. నాకూ కొంచెం పెట్టు స్వామి'' అన్నేడు కోపగించుకుంటా.

''ముందు చూసింది నేను. కష్టపడి తెంపింది నేను. నేనుగదా ఎక్కువ తాగల్ల. ఆఖర్న నీకు కొంచెమిస్తాలే'' అన్నేడు కుళ్ళుకుంటా సుబ్రమన్నెస్వామి.

''నాకేం వద్దులే నువ్వే తాగి చావు'' అని అలిగి గెవిలోనుంచి బయటికి వచ్చేసినాడు పెదబ్బ.

పెదబ్బ వెనకాలే పరిగెత్తుకుంటా వచ్చినాడు సుబ్రమన్నెస్వామి.

''సుబ్రమన్నెం నాయుడు నాకేమీ వద్దులేబ్బా! నువ్వే తాగేసెయ్'' అని తేనె తుట్టిని పెదబ్బ చేతుల్లో పెట్టినాడు, ఇష్టం వుండి ఇష్టం లేక.

పెదబ్బ కొంచెం నోట్లో పిండుకుని రుచి చూసినాడు.

కొంచెం సుబ్రమన్నెస్వామి నోట్లో పిండినాడు.

ఇద్దరూ తృప్తిగా తాగినారు. వేళ్ళనీ, చేతుల్నీ కడుక్కునే అవసరం లేకుండా నాక్కొనేసినారు.

పొద్దు మూడు బారలు పైకెక్కింది.

పుస్తకాల సంచిని ఆ భుజం నుంచి ఈ భుజానికి మార్చుకున్నేడు పెదబ్బ.

''ఈపొద్దు నువ్వు బడికి పోలేదా?'' అని అడిగినాడు సుబ్రమన్నెస్వామి.

''పోలేదు'' అన్నేడు.

''ఏమి?''

''నోట్సు రాయలేదు. బడికిపోతే మా సుబ్బారెడ్డి అయివోరు చంపేస్తాడు. అందుకే ఎగనూకేసినా'' అని చెప్పినాడు పెదబ్బ.

''రేపైనా పోవాలి గదా! అప్పుడెట్లా?'' అన్నేడు సుబ్రమన్నెస్వామి.

''మాపటేల ఇంటికి పోతానే కళ్ళు తిరిగి పడిపాయినట్టు యాక్షన్ చేస్తాను. ఆ యాక్షన్ నిజమేనను కొని మా చిన్నవ్వ, బిడ్డ కండ్లు తిరిగి పడిపోతా వుండాడు తల్లే! సదువు సదువని చంపుకుతింటారు. ఎక్కువ సదివేసినా తలకి ఇసమెక్కేస్తిందంట. తలపలపేటలో కొమటోళ్ళ పిలగాడికి సదివి సదివి పిచ్చెక్కిందంట. ఇప్పుడు ఏం చేసేది తల్లే! ఓయమ్మల్లా! అని వోవరేక్షన్ చేస్తా శోకాలు తీసిందనుకో వారం రోజులు బడికి పోబల్లే''

''వారం తిరిగిందనుకో సుబ్బారెడ్డి అయివోరు నోట్సు సంగతి మరచిపోతాడు. తల తిరగతా వుండాదనే సాకుతో పొద్దున్నే ఉడుకుడుగ్గా ఇడ్లీ సాంబారు తినొచ్చు. నెత్తురు పడేదానికని పొట్టేలు కూర తెస్తారు. ఓరి వానెక్కా పొట్టేలు కూరా, రాగి పిండి సంగటి ఏమి కాంబినేషన్లే. నువ్వయితే స్వామి. ఏటుకి రెండు ముద్దల సంగటి ఎగరేస్తావు. రాత్తిరికి మల్లా పొడుగు గలాసుతో చిక్కని పాలు రాజభోగం గదా!'' అన్నేడు పెదబ్బ.

''నా పేరు పెట్టుకున్నందుకు నా బుద్ధులే నీకూ వచ్చినాయి. నాగ్గూడా చదవడమంటే పాణంమిందకు వస్తింది. బడి ఎగనూకేసి చెట్లంటీ పుట్లంటీ తిరగడమంటే భలే ఇష్టం. మా ఇంట్లో వినాయకస్వామి బాగా చదువుతాడు. నేను చదువులో మొద్దుని'' అన్నేడు సుబ్రమన్నెస్వామి.

''నువ్వు మొద్దువి కాబట్టే నెమలి మింద ముల్లో కాలు తిరిగేసి వచ్చినావు. మీ అన్న మీ అమ్మా నాయన చుట్టూ మూడు చుట్లు చుట్టేసినాడు'' అన్నేడు పెదబ్బ వెక్కిరిస్తా.

''నీకు ఆకత తెలుసునా?'' అని అడిగినాడు.

''మా చిన్నవ్వ చెప్పిందిలే! అయినా ఇప్పుడు నువ్వు తిరత్తణి నుంచి ఎందుకొచ్చినట్టు?'' అని అడిగినాడు పెదబ్బ.

''నేను ప్రకృతి దేవుడ్ని. చెట్టూ పుట్టా, ఆ కొండాకోనా, వాగూవంకా మొక్కబోనికుండా చూసే బాధ్యత నాది'' అని చెప్పినాడు సుబ్రమన్నెస్వామి.

ఆమాటా ఈమాటా మాట్లాడుకుంటా సావాసకోపులైనారు.

బుజాలమింద చేతులేసుకోని మంగళగుట్టంతా తిరిగినారు.

ఒకచోట రంపంతో కోసేసిన రాగి చెట్టు మొదులు కనిపించింది. చెట్టుని తుండ్లు తుండ్లుగా కోసేసి లారీకెత్తేసినారు.

కొమ్మలూ ఆకులూ గలగలా ఎండి పొయినాయి.

రాగిచెట్టు మొదులు ఊపిరి పోకా రాకా గురగురా కొట్టకలాడతా వున్నింది.

సుబ్రమన్నెస్వామి ఆ చెట్టుకి పాణం పోసినాడు. మొదులు మల్లా చిగుళ్ళు వెయ్యడం మొదలెట్టింది. చూస్తా చూస్తా వుండగానే పచ్చని కొమ్మల్ని ఆకాశానికి ఎత్తి నిలబడింది.

''ఎందుకు స్వామి ఆ చెట్టుని బతికించినావు'' అని అడిగినాడు పెదబ్బ.

''ఈ రాగిమాను ఏకాలంనాటిదో తెలీదు. నరులు పుట్టినప్పుడు పుట్టి వుంటుంది. చిలకల్ని పూసినట్టు ఆరుకాలాలు చిలకలతో కిలకిలలాడతా వుండేది. పురులు తిరిగిన వూడల్ని దింపి పొడుగ్గా గడ్డాము పెంచుకోనుండేది. కండ్లు మూసుకోనీ తపస్సు చేసుకుంటా వుండేది. మీ చెంగయ్య తాతతో పాటు గొంతెత్తి బెమ్మంగారి తత్వాలు పాడేది. ఆ రాగిమాను తొర్రలో సూరిచెంద్రులను, చుక్కల్ని దాచిపెడతాను. పొద్దున్నే లేసి తూరుపు కొమ్మకు సూరుడ్ని ఏలాడకడతాను. పొద్దుగూకతానే తీసి తొర్రలో దాచిపెట్టి చెందమామను తీసి పడమటి కొమ్మకు ఏలాడకడతాను. ఎంతో ఓపిగ్గా ఆకులకు చుక్కల్ని మెత్తిస్తాను. రాగిమాను కొమ్మలకు పగలు రాత్తిరి చిగురిస్తా రాలిపోతా వుంటాయి. చెట్టు చచ్చిపాయిందనుకో సూరిచెంద్రులు సచ్చిపోతారు. నవగ్రహాలు పిందెలు రాలినట్టు రాలిపోతాయి'' అని చెప్పినాడు సుబ్రమన్నెస్వామి.

మాపటేల ఇంటికి పొయ్యేటప్పుడు,

''నెమలీక ఒగటి ఇస్తావా స్వామి?'' అని అడిగినాడు పెదబ్బ.

ఈక ఒగటి పెరికిచ్చినాడు సుబ్రమన్నెస్వామి.

బులుగు నెమలికన్ను, రెప్పలు బంగారు వర్ణంలో మెరస్తా భలే వున్నింది. దాన్ని తెలుగు వాచ



## హృషితాకి అవకాశాలు

అశోకా సినిమాలో షారూక్ భార్యగా నటించిన హృషితాభట్ గుర్తుందా? ఈ సోగకళ్ల సుందరి ఆ తరువాత చాలా సినిమాల్లో నటించింది. అయితే గ్లామర్ స్టార్‌గా పేరు రాలేదు. అశోకాలో మాత్రం కాసేపు కనిపించినా ఆమె నటన పలువురు విమర్శకులను ఆకట్టుకుంది. ఎక్స్‌పోజింగ్‌కి కూడా పెద్దగా అభ్యంతరం లేని హృషితాకి భవిష్యత్తు బాగానే వుంది. సుభాష్‌ఘాయ్ లాంటి పెద్ద దర్శకులు ఆమె వైపు చూస్తున్నారు.

కంలో దాచుకున్నాడు.

* * *

ఇంగొకరోజు,

పలవరేణి మానులో కూర్చుని ''కూకూకూ'' అని కోకిల మాదిరి అరిచినాడు సుబ్రమన్నెస్వామి.

పెదబ్బ ఆ కూత విని ఇంట్లోనుంచి బయటి కొచ్చి చూస్తే పలవరేణి మాను కొమ్మల్లో నెమలి రెక్కల్ని రెపరెపలాడిస్తా వాలింది.

పెదబ్బ పరిగెత్తుకుంటా పొయ్యి పిలకాయ లందర్ని పిలుచుకోని వచ్చినాడు.

పలవరేణి మాను దిగినాడు సుబ్రమన్నెస్వామి.

''ఈయనే సుబ్రమన్నెస్వామి. వీళ్ళంతా మా పల్లెలోని పిలకాయలు. వీడు మా తమ్ముడు పీరు గోడు. ఇది నా చెల్లెలు వసంత. వాడు మా బొజ్జత్త కొడుకు రవిగోడు. వాడు మా సక్కుపిన్నమ్మ కొడుకు రెడ్డిగోడు, ఆయమ్మి బుజ్జి, మాలచ్చుమక్క, మా ఎంగట్రవనన్న, వాడు వినాయకుడు. వాడ్ని మా నాయన తిరమలకొండ మిందనుంచి తెచ్చి సాక్కుంటా వుండాడు'' అని అందర్ని పరిచయం చేసినాడు పెదబ్బ.

''నా గురించి అందరికీ చెప్పేసినావా?'' అని అడిగినాడు సుబ్రమన్నెస్వామి.

పిలకాయలు సుబ్రమన్నెస్వామిని పట్టించుకో కుండా నెమిలి దెగ్గిరికి పొయినారు. అది పురివిప్పి ఆడుతోంది. ఒకర్ని ఒకరు తోసుకుంటా నెమిలిని ఇచ్చిత్తరంగా చూస్తా వుండారు.

''వీళ్ళు నాకోసం గాదు నెమిలిని చూసేదానికి వచ్చినట్టుండారు. ఆకలి దంచేస్తా వుండాది సుబ్రమ న్నెంనాయుడు. మీ ఇంట్లో ఏదైనా చక్కెర పొంగలి వుండాదా?'' అని అడిగినాడు సుబ్రమన్నెస్వామి.

''చక్కెర పొంగలి, దద్దోజనం, పులిహోరా, నెయ్యి పొంగలి, వడ, అప్పం, చేటంత జిలేబి చేసిపె ట్టుకునేదానికి మా ఇల్లు గుడిగాదు. మా ఇంట్లో పండగపూటే పరవాణ్ణం వండేది. రాగిపిండి సంగటి, గురుగాకు పులగూర వుండాది. తెచ్చేదా?'' అని అడిగినాడు పెదబ్బ.

''నాకు చక్కెర పొంగలి తినాలని వుండాది గోపిని సుబ్రమన్నెం నాయుడూ!'' అన్నేడు చిన్నపిల గాడి మాదిరి సుబ్రమన్నెస్వామి.

చక్కెరపొంగలిని తలుచుకునేసరికి పెదబ్బకి నోట్లో నీళ్ళూరిపొయినాయి.

''నాగ్గూడా చక్కెరపొంగలి అంటే మహా ఇష్టం. మా తిరమల కొండమింద చక్కెర పొంగలి భలే వుంటుంది. వేడివేడి చక్కెర పొంగలి ఆత్తరమాత్త రంగా తింటా వుంటే చొక్కాయి మింద నెయ్యి కారి పోతింది. చానా రోజులైంది చక్కెర పొంగలి తిని'' అని చొక్కాయి మింద జల్లు కార్చుకున్నేడు పెదబ్బ.

''అట్లయితే మనమే వండుకుందాం'' అన్నేడు సుబ్రమన్నెస్వామి.

''ఎట్లా వండుకునేది? నువ్వు మంత్రమేమైనా వేసి వండుతావా?'' అని అడిగినాడు పెదబ్బ.

''మంత్రమేస్తే చక్కెర పొంగలి రాదు. మీ ఇళ్ళల్లో కన్నమేసి ఒకరు పాలు, ఒకరు నెయ్యి బెల్లం, బియ్యం పట్టకొస్తే మంగళగుట్టలో వండుకుందాం'' అన్నేడు సుబ్రమన్నెస్వామి.

''అబ్బా...! సూపర్ ఐడియా స్వామి నీది'' అన్నేడు పెదబ్బ.

''రేయ్ పిల్లనాకొండెల్లారా! మిమ్మల్ని చూసి నెమిలి భయపడి చస్తా వుండాది. చూసింది చాలు గాని రండి. సుబ్రమన్నెం నాయుడితో పొయ్యి నేను చెప్పింది పట్టకరాపోండి. చక్కెర పొంగలి చేసు కుందాం'' అన్నేడు పిల్లోల్లను గదమాయిస్తా.

ఒక్కొక్కరు ఒక్కొక్క వస్తువు పట్టుకోని వచ్చి నారు.

మంగళగుట్టలో మూడు రాళ్ళు పెట్టి పొయ్యి వెలిగించి సట్టిని పొయ్యి మిందికి ఎక్కించినాడు సుబ్రమన్నెస్వామి.

పిలకాయలు పొయ్యి సుట్టకారం కుర్చున్నారు. ఎప్పుడెప్పుడు చక్కెర పొంగలి అవుతుందా, ఎప్పు డెప్పుడు తిందామా అని ఆత్తరమాత్తరంగా వుండాది వాళ్ళకి.

పొయ్యి కింద మంట సెగలు కక్కతా వుండాది. పొయ్యిమింద సట్టిలో ఎసురు కుతకుతలాడతా వుండాది.

బియ్యం, పెసలపప్పు, ఉడికినాక బెల్లం వేసి నాడు. కరిగి పొయ్యి గమగమా పలవరించింది. ఆపాట్నే చిక్కని పాలుపోసి ఉడికించినాడు. చిక్కబడ తానే నెయ్యిపోసినాడు.

నేతిలో వేయించిపెట్టుకున్నె ముంత మామిడి

''చూడు సుబ్రమన్నెంనాయుడు! పాణం తియ్యడం సులువే. పాణం పొయ్యడమే కష్టం. పొద్దు మొలవకముందే లేసి గడ్డి మింద, చెట్లమింద, ఆకులమింద మెరిసే మంచు ముత్యాలను వడగట్టి ఈ దోనెలోని నీళ్ళల్లో కలిపితే కొంతకాలాని కి గాయపడిన ఆకాశం మల్లా ఊపిరిపో సుకుంటుంది''

పప్పు, ద్రాక్ష వేసినాడు.

ఏలకులు, పచ్చకప్పూరం పొడి గొట్టి చల్లినాడు. మదురాతి మదురంగా నెయ్యి, ఏలకులు, పచ్చకప్పూ రపు వాసనలతో చక్కెరపొంగలి పలవరించింది. పిల కాయలకి తొందర ఎక్కువైంది. ఒకర్ని ఒకరు తోసు కుంటా సట్టిమింద పడిపోతా వుండారు.

పెదబ్బ పొయ్యి నారవాకులు పెరుక్కోని వచ్చి నాడు.

తలాఒక చిప్ప గరిటెడు చక్కెర పొంగలి పెట్టి, తను మాత్తరం ఆత్తరమాత్తరంగా రెండు చిప్పగరి టెల చక్కెర పొంగలి వేసుకున్నేడు సుబ్రమన్నె స్వామి.

అది చూసి,

''అదెట్లా కుదురుతుంది? మాకేమో ఒగ చిప్పగ రిటెడు, నీకేమో రెండు చిప్పగరిటెలా చక్కెర పొంగ లి. నేను వొప్పుకోను'' అన్నేడు రవిగోడు.

''రేయ్... మూసుకోని తిను. నేను దేవుడ్ని వాయ్. నా ఇష్టం'' అన్నేడు సుబ్రమన్నెస్వామి.

''ఇప్పుడే పొయ్యి మా ఇంట్లో బెల్లం తెచ్చిన సంగతి మాయమ్మతో చెప్పేస్తాను వుండు'' అని టక్కున పైకిలేచి బెదిరించినాడు రవిగోడు.

''వాడు పొయ్యి చెప్పినాడనుకో మా బొజ్జత్త పరకెత్తుకోని (చీపురు) వచ్చేస్తుంది. ఎందుకొచ్చిన దొబ్బులు. వాడు నీ మాదిరే ఆత్తరపు నాయాలు. ఇంగొక చిప్పగరిటెడు ఏసెయ్యి స్వామి'' అన్నేడు పెదబ్బ.

సుబ్రమన్నెస్వామి మూతి సింగిలించుకుంటా చిప్పగరిటిని రవిగోడి ఆకులో ఇదిలించినాడు.

చక్కెర పొంగలి తిని ఆకులు నాక్కుంటా పైకి లేచినారు.

ఇంతలో,

దొనబండ దెగ్గిర 'డుమికిల్ డుమికిల్' అని తుపాకీ పేలిన శబ్దం వినిపించింది.

అందరూ ఆపక్కకి చూసినారు.

''దొరవారి కొడుకు లక్ష్మీపతినాయుడు వేటకొ చ్చినట్టుండాడు స్వామి'' అన్నేడు పెదబ్బ.

''రండి చూద్దాం'' అని తుపాకీ పేలిన శబ్దం వైపుకి పరిగెత్తినాడు సుబ్రమన్నెస్వామి.

పిలకాయలు గూడా ఆయన వెంట పరిగెత్తి నారు.

పొయ్యి చూస్తే,

నగిరి వైపుకి గుట్టదిగతా ఇద్దరు మనుషులు కని పించినారు. ఒకరి బుజంమింద తుపాకీ వుండాది. ఇంగొకరి చేతిలో చనిపొయిన చెవులపిల్లి ఏలాడతా వుండాది.

చేతులు కడుక్కుందామని దొనబండ దెగ్గిరికి పొయినారు.

దొనలోకి దిగి నీళ్లు తాగతా వున్నెప్పుడు చెవుల పిల్లిని కాల్చినట్టుండారు. నెత్తురుతో కలగలిసి పొయ్యి నీళ్ళు తొణికిసలేస్తా వుండాయి. నీళ్ళల్లోకి తొంగిచూసిన ఆకాశంగూడా తూట్లు తూట్లుగా గాయపడింది.

నీళ్ళల్లో నెత్తురు వొడస్తా ఆకాశం కొనపాణంతో కొట్టకలాడతా వుండాది.

పిల్లోల్లంతా బిత్తరపొయ్యి చూస్తా వుండారు.

''ఆకాశం సచ్చిపోతా వుండాది. పాణంపొయ్యి సుబ్రమన్నెస్వామి'' అన్నేడు బిత్తరచూపులు చూస్తా పెదబ్బ.

''చూడు సుబ్రమన్నెంనాయుడు! పాణం తియ్యడం సులువే. పాణం పొయ్యడమే కష్టం. పొద్దు మొలవకముందే లేసి గడ్డిమింద, చెట్లమింద, ఆకులమింద మెరిసే మంచు ముత్యాలను వడగట్టి ఈ దోనెలోని నీళ్ళల్లో కలిపితే కొంతకాలానికి గాయ పడిన ఆకాశం మల్లా ఊపిరిపోసుకుంటుంది'' అని చెప్పినాడు సుబ్రమన్నెస్వామి.

ఆపొద్దుట్నుంచి,

పెదబ్బ పొద్దు మొలవకముందే లేసేవాడు. మిగతా పిలకాయల్ని గూడా లేపేవాడు.

గడ్డిమింద, చెట్లమింద, ఆకులమింద మెరిసే మంచు ముత్యాలని టెంకాయి చిప్పల్లోకి వడగట్టుకు నేవాళ్ళు. ఆ ముత్యాలని దొనబండ నీళ్ళల్లో కలిపే వాళ్ళు.

ఏమారకుండా ప్రతిదినం ఎంతో ఓపిగ్గా పొద్దు మొలవకముందే లేసి, మంచు ముత్యాలని వడగట్టి నీళ్ళల్లో కలిపి నెత్తుటి మరకల్ని, గాయాలని శుభ్రం చేస్తున్నారు.

కొంతకాలానికి గాయపడిన ఆకాశం మల్లా పాణం పోసుకునింది.

అని కత చెప్పింది కప్పూరదీపం. ★